# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక
- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- సుజాతనగర్ మండలంలో రూ.118.5లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కొత్తగూడెం, మార్చి14(కెరటం ప్రతినిధి)**

ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతానని, అందుకు అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశిరావు అన్నారు. మండలంలోని సుజాతనగర్, నిమ్మలగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, నాయకులగూడెం, రాఘవాపురం, దేగలమడుగు, సీతంపేట బంజర తదితర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రూ. 118. 5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడాతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖల మంత్రులకు, అధికారులకు నివేదిక అందించామని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే ఉపేక్షించేది లేదని, పదికాలాలపాటు నీలినించివుండేలా నిర్మాణాలు జరగాలన్నారు. పనుల నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాల్సిన భాద్యత అధికారులదే కాదని ప్రజలు సైతం ద్రుష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తాసిల్దార్ జి శిరీష, ఎంపిడివో వెంకటలక్ష్మి, డిఈ సత్యనారాయణ, ఆర్ఐ టి.బాబు, సర్పంచ్ బండి రమేష్, ఏఈ మల్లికార్జున్, ఎంపీఓ ఖాన్, ఏఈ శివలాల్, ఎంపీటీసీ భూక్యా పద్మావతి, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, స్థానికులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు రావు, మదన్ సింగ్ కృష్ణ, కొమారి కృష్ణ, వేల్పుల భాస్కర్, భూక్యా శ్రీను, భూక్య కృష్ణ, భూక్యా రమేష్, శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మూత్రపిండాల వ్యాధుల బారిన యువత

- 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్'తో సతమతం
- ఇది ఆందోళన కలిగించే అంశం
- తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహమే ప్రధాన కారణం
- విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్



**హైదరాబాద్, మార్చి 2024:**

యువత మూత్రపిండాల వ్యాధి బారిన పడుతున్నారని విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ తెలిపారు. దీనికి 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్' కారణమన్నారు. ఇది మూత్రపిండాల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలాలు అస్పష్టంగా ఉన్నప్పటికీ యువకులలో తీవ్రమైన ఆనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమన్నారు. కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విరించి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమన్నారు. భారతదేశంలో 2020లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందన్నారు. అనేక ఇతర వ్యాధులకు కూడా మధుమేహమే కారణమని చెప్పారు. మూత్రపిండాల వ్యాధి బారినపడుతున్న వ్యక్తుల సగటు వయస్సు 50 సంవత్సరాలు అన్నారు. అందులో 67 శాతం పురుషులని తెలిపారు. ఆసక్తికరంగా.. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రెండు రెట్లు అధికంగా ఉన్నారని చెప్పారు. రోగులలో సగటు అంచనా వేసిన గ్లోమెరులర్ వడపోత రేటు (ఈజీఎఫ్ఆర్) అధ్యయనంలో అన్నారు.

మూత్రపిండాల వ్యాధులతో ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. మూత్రపిండాల వైఫల్యం, హృదయ సంబంధ వ్యాధులకు చికిత్స చేయకపోతే మరణానికి దారితీస్తుందన్నారు. మూత్రపిండాల వ్యాధికి మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, ధూమపానం, మూత్రపిండాల సమస్యలు, మూత్రపిండ రాళ్ళు, పుట్టుకతో వచ్చే మూత్రపిండ సమస్యల కుటుంబ చరిత్ర కారణమ న్నారు. మూత్రపిండాల వ్యాధిని అరికట్టాలంటే ముందుగా గుర్తించడం, చికిత్స కీలకమన్నారు. తెలంగాణలో మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమని, హెచ్‌టీఎన్ (హైపర్‌టెన్షన్) రెండో స్థానంలో ఉందన్నారు. క్రానిక్ కిడ్నీ డిసిజ్ (సీకేడీ) చికిత్సలో ప్రధానంగా లక్షణాలను గుర్తించాలన్నారు. మందులు, షుగర్, బీపీ, రక్తహీనత, రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ పై దృష్టి పెడుతుందన్నారు. ఆర్ఆర్టీ ఉత్తమ రూపం మూత్రపిండ మార్పిడి అన్నారు. డయాలసిస్‌లో హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్ ఉన్నాయన్నారు. ఏ డయాలసిస్ అనేది రోగి అవసరాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇటీవలి ఈఎస్కేడీ కోసం అనేక కొత్త పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో హోమ్ హీమోడయాలసిస్, నాక్టర్నల్ డయాలసిస్, షార్ట్ డైలీ హీమోడయాలసిస్, వేరియబుల్, పోర్టబుల్ డయాలసిస్ పరికరాలు, బయో ఆర్టిఫిషియల్ కిడ్నీలు, ఆన్‌లైన్ హీమోడయాఫిల్ట్రేషన్ ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్, స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ నెఫ్రాలజీ డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ మాట్లాడుతూ దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి సాధారణ లక్షణాలు వ్యాధి దశపై ఆధారపడి మారవచ్చున్నారు. అయితే, కొన్ని సాధారణ లక్షణాలు బలహీనత, సులభంగా అలసట, కాళ్లు, చేతుల్లో వాపు, శ్వాస ఆడకపోవడం, నిరంతర దురద, నురుగు లేదా బుడగలాంటి మూత్రం అన్నారు. రాత్రి సమయాలలో మూత్ర విసర్జన పెరగడం, ఏకాగ్రత తగ్గడం, ఆకలి తగ్గడం, కండరాల తిమ్మిరి, మూత్రం రంగులో మార్పులు ఉంటాయన్నారు. అదనంగా రోగులు నియంత్రించలేని అధిక రక్తపోటు, నిద్ర ఇబ్బందులు, మూత్ర విసర్జన తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మూర్ఛలు, కొన్నిసార్లు ఆకస్మికంగా గుండె ఆగిపోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్-నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్, స్పెషలిస్ట్ ఐసీయూ డాక్టర్ నవీన్ కుమార్ మేడి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులను నివారించాలంటే రక్తంలో చక్కెరను సరిగ్గా నియంత్రించాలన్నారు. రక్తపోటు నియంత్రణ, ఆరోగ్యకరమైన బరువు, ఆకు కూరలు, పండ్లతో సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. మద్యపానాన్ని పరిమితం చేయడం ధూమపానం మానేయడం, సాధారణ శారీరక శ్రమ అవసరమన్నారు. నొప్పి మందులను తగ్గించాలన్నారు. ముఖ్యంగా ప్రమాదంలో ఉన్న రోగులు ఇవన్నీ తప్పక పాటించాలన్నారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ ప్రెసిడెంట్ డాక్టర్ సాయి రవిశంకర్ మాట్లాడుతూ స్వాప్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో మా మార్గదర్శక ప్రయత్నాలు, ఆవిష్కరణలు మా అంకితభావానికి నిదర్శనమన్నారు. అంతర్రాష్ట్ర, అంతర్-హాస్పిటల్ అవయవ మార్పిడిని సులభతరం చేయడంలో మమ్మల్ని నాయకులుగా గుర్తించారన్నారు. మా అధ్యాపకులు 1995లో పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (భారతదేశంలో మూడోది) మరణించిన దాతల మార్పిడిని 1995లో ప్రారంభించి, ట్రాన్స్‌ప్లాంట్ మెడిసిన్‌లో ట్రైల్‌బ్లేజర్‌లుగా మా స్థానాన్ని సుస్థిరం చేసిందన్నారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్స్ వైస్ చైర్మన్ సత్యనా రాయణ వేదుల మాట్లాడుతూ పరిశోధన, ఆవిష్కరణల పట్ల మా నిబద్ధత అల్లో-డయాలసిస్ వంటి అద్భుతమైన చికిత్సా విధానాల అభివృద్ధికి దారితీసిందన్నారు. దీని ద్వారా రోగి సహాయకుడు డయాలసిస్ భాగస్వామిగా పని చేయవచ్చు న్నారు. ఇది రోగి-కేంద్రీకృత సంరక్షణను అందిస్తూనే ఆరోగ్య సంరక్షణ వనరులపై భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు.




# మానవ శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్స్

- మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి
- అన్యాయం, అవినీతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం
- సిపిఐ జిల్లా నేత సలిగంటి శ్రీనివాస్
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి

**కొత్తగూడెం, మార్చి14(కెరటం ప్రతినిధి)**

మానవుని శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, దళితహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. మార్క్ 141వ వర్ధంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో గురువారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు దుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, నాయకులూ కొచ్చెర్ల జోసెఫ్, రాధారపు లింగేశ్, కె సోమయ్య, కరం రమేష్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.






## ఎన్ఆర్ఈజీఎస్‌పై సోషల్ ఆడిట్

**చుంచుపల్లి, మార్చి14(కెరటం ప్రతినిధి)**

2022-23 ఆర్థిక సంవత్సరపు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నకు సంబంధించి చుంచుపల్లి మండలం పరిధిలో గల (18) గ్రామపంచాయతీలలో గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలన, గ్రామసభల నిర్వహణ అనంతరం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సామాజిక తనిఖీ బృందంచే ప్రజా వేదిక నిర్వహించారు. ఇట్టి ప్రజా వేదిక సమావేశం నందు సామాజిక తనిఖీ బృందం గ్రామపంచాయతీల వారిగా జరిగిన పనుల వివరములు, అభ్యంతరములు చదివి వినిపించగా పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది వివరణలు ఇచ్చారు. వీటికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారి (అదనపు డీఆర్‌డివో) నమోదు చేశారు. ఈ సమావేశం ఎంపీపీ బాధావత్ శాంతి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ రవి అదనపు డిఆర్‌డిఓ, ప్రకాష్ అంబుడ్స్‌మన్ అధికారి, అనూష విజిలెన్స్ మేనేజర్, రమణారావు విజిలెన్స్ అధికారి, అనిల్ క్వాలిటీ కంట్రోల్ అధికారి, నర్సయ్య ఎస్ఆర్పి, వీడివి అశోక్ కుమార్ ఎంపీడీవో, గుంటి సత్యనారాయణ ఎంపీవో, రఘుపతి ఏపీవో, పిల్లి నాగరాజు ఈజీఎస్ ఈసీ, అనిల్ ఈజిస్ టిఏ, స్వాతి ఈజిస్ టిఏ, కోటేష్ ఈజీఎస్ టిఏ, యశ్వంత్ ఈజీఎస్ టిఏ, ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్, కేస్లి ఫీల్డ్ అసిస్టెంట్, దేవదాసు ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శిలు, ఎంపీటీసీలు, వివిధ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ,సామాజిక తనిఖీ బృందం మొదలగు వారు పాల్గొన్నారు.



## సిసి రోడ్ల పనులు పరిశీలించిన ఎంపీటీసీ భారతి

**అశ్వారావుపేట, మార్చి14(కెరటం ప్రతినిధి)**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మొదటి సెగ్మెంట్ అయినటువంటి దొంతికుంటలో కోటి పది లక్షల రూపాయల గ్రాండ్‌తో కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలిదశగా పనులు ప్రారంభమయ్యాయని, ప్రతి రోడ్డును ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా నిర్మించడం జరుగుతుందని స్థానిక ఎంపీటీసీ వేముల భారతి అన్నారు. సెగ్మెంట్ పర్యవేక్షణలో భాగంగా గురు వారం పర్యవేక్షించడం జరిగిందని ఆమె తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తికాకుండానే సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని రానున్న రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు ప్రజల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తుందని ఆమె తెలియజేశారు. ఈ సందర్శనలో ఆమెతోపాటు స్థానిక యూత్ సభ్యులు. డిపార్ట్మెంట్ సభ్యులు. పంపి హరిబాబు ఉన్నారు.




## జీఎంతో ఐఎన్‌టియూసి నాయకత్వం భేటి

**కొత్తగూడెం, మార్చి14(కెరటం ప్రతినిధి)**

ఐఎన్‌టియూసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, సీనియర్ నాయకులు ఆల్బర్ట్ సమక్షంలో ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఐఎన్‌టియూసి బ్రాంచ్ కమిటీ నాయకులకు శుభాకాంక్ష లు తెలి పారు. వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో సేఫ్టీతో కూడిన ప్రొడక్షన్ రావ డానికి కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందిం చాలని తెలియజేశారు, త్యాగరాజన్, రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రొడక్షన్, ప్రొడక్టివిటీతో అన్ని విధాల సహాయ సహకారాలు సింగరేణి సంస్థకు అందిస్తామని, కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఐఎన్‌టియూసి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బ్రాంచ్ కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భారత్ పయనం

## చేవెళ్ళ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

హైదరాబాద్, మార్చి 14, 2024:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని చేవెళ్ళ భారతీయ జనతా పార్టీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చరిత్రను చూస్తే గొప్ప దేశాల నిర్మాణం పురోగమనం, శ్రేయస్సు వైపు నడిపించే పునాది స్తంభాలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. భారతదేశం, బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీల దూరదృష్టితో కూడిన నాయకత్వం ఈ పరివర్తన ప్రయాణానికి నిదర్శనమన్నారు. భవిష్యత్తు అభివృద్ధి మార్గంలో స్థిరంగా ఉంద న్నారు. 21వ శతాబ్దపు తొలి దశాబ్దాలలో ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, విద్య, ఆవిష్కం˘ణలు, ప్రపంచంలో బహుముఖ సంబంధాలకు మూలస్తంభాలు అన్నారు. 2047 నాటికి కొత్త భారత్‌ను సృష్టిం ఓచే దిశగా మనల్ని ముందుకు నడిపిస్తుందని తెలిపారు.

బలమైన వృద్ధి, పెట్టుబడులను ఆకర్షించడం, వ్యాపారాలు వృద్ధి చెందే వాతావరణాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిన ఆర్థిక వ్యూహం భారతదేశానికి ఉందన్నారు. మన దేశం కేవలం ఆర్థిక విప్లవానికి సాక్ష్యంగా ఉండటమే కాకుండా సామాజిక అభివృద్ధికి ఊయలగా మారుతోంద న్నారు. ఇక్కడ ప్రతి పౌరుడు సాధికారత పొందుతున్నారన్నారు. విద్య, ఆవిష్కరణలు, పురోగతి తాలుకా జంట ఇంజిన్లు అన్నారు. బాగా చదువుకున్న తరాన్ని సిద్ధం చేయడానికి విప్లవాత్మకంగా అడుగులు పడుతున్నాయన్నారు. ఇది మార్గనిర్దేశం చేసే ఆవిష్కరణలకు నాంది అన్నారు. భారతదేశం స్వదేశీ పరిష్కారాలతో సవాళ్లను ఎదుర్కొనే భవిష్యత్తును స్వీకరిస్తోందన్నారు. ప్రపంచ వేదికపై సాంకేతిక పరాక్రమానికి మనల్ని దీపస్తంభంగా మారుస్తుందని తెలిపారు. భారతదేశం ఇతర దేశాలతో సంబంధాలు గతంలో కంటే బలంగా



ఉన్నాయన్నారు. పరస్పర గౌరవం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, శాంతి యుత, సంపన్న భవిష్యత్తు కోసం ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఈ దృక్పథం ప్రపంచ వేదికపై భారతదేశాన్ని కీలకంగా మార్చిందన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వానికి దోహదపడిందన్నారు. రక్షణ రంగంలో భారత్ దూసుకుపోతుందన్నారు. మన దేశం దిగుమతిదారు నుంచి రక్షణ సాంకేతి కతను ఎగుమతి చేసే దేశంగా మారింద న్నారు. ఇది మన సార్వభౌమత్వం, జాతీయ భద్రతకు భరో సా ఇవ్వాలన్న మా సంకల్పాన్ని సూచిస్తుందని తెలిపారు.

సమ్మిళిత వృద్ధి అనేది మన పాలనా నమూనాకు మూలస్తంభం అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరుడికి చేరేలా చేస్తుందన్నారు. ఇది దేశంలోని సుదూర ప్రాంతాలలో ఉన్న వారి జీవితాలను ప్రకాశవంతం చేస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ అందరినీ కలుపుకు పోవడానికి, అభివృద్ధి చేయడానికి నిబద్ధతతో పని చేస్తుందన్నారు. రామ మందిర నిర్మాణం నుంచి ఆర్టికల్ 370 రద్దు వరకు, ఆర్థికాభివృద్ధికి సారథ్యం వహించడం నుంచి సామాజిక అభివృద్ధిని పెంపొందించడం వరకు బీజేపీ సాధించిన విజయాలు అనేకమన్నారు. అన్నిటికంటే దేశ సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే పార్టీ, నాయకత్వానికి ప్రతీక అన్నారు. చేసిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ అన్నారు. దేశ ప్రగతికి నిస్వార్థ సేవ, అంకితభావానికి నిదర్శనమన్నారు.

చేవెళ్ల ప్రజలకు ఈ ఎన్నికలు అద్భుతమైన దేశాభివృద్ధి ప్రయాణంలో భాగం కావడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర రెడ్డిని లోక్‌సభ సభ్యుడిగా ఎన్నుకోవడం వల్ల చేవెళ్ల జాతీయ ప్రగతి ప్రయాణంలో భాగం కావచ్చున్నారు. చేవెళ్ల వృద్ధికి, బీజేపీకి ఓటు ఉజ్వల భవిష్యత్తుకు ఓటు అన్నారు. అది దార్శనికతకు ఓటు ఉన్నారు. భారతదేశం దాని విజయాల కోసం మాత్రమే కాకుండా దాని ఐక్యత, స్థితిస్థాపకత రాబోయే తరాలకు వారసత్వాన్ని సృష్టించే అలుపెరగని సంకల్పం కోసం ప్రకాశించే భారతదేశాన్ని నిర్మించడంలో సహకరించడానికి కలిసి రండని విజ్ఞప్తి చేశారు. భారతదేశం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. ఆర్థిక విజయానికి అత్యుత్తమ ఉదాహరణలలో ఒకటి,.. బీజేపీ సారథ్యంలో ఉత్తరప్రదేశ్ అభివృద్ధి చెందడమేనన్నారు.

# సకల సదుపాయాలతో షాపింగ్ నిర్మాణాలు చేపట్టాలి

- ప్రతి వ్యాపారికి న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుంది
- త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణాలు శంకుస్థాపన

కొత్తగూడెం, మార్చి14(కెరటం ప్రతినిధి)

సకల సదుపాయాలతో వ్యాపారాయోగ్యంగా షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణాలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ. 184.00లక్షల వ్యయంతో



నిర్మించనున్న 21 షాపుల నిర్మాణానికి గురువారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాత్కాలిక షెడ్డుల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో పక్కా నిర్మాణాలకు రూ. 184.00లక్షలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అప్పగించేవిధంగా అధికారులు చొరవతీసుకోవాలని కోరారు. ఇక్కడ సుదీర్ఘకాలంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుందని, ఈ విషయంలో వ్యాపారులు అపోహపడొద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేతున్నానని, అనతికాలంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, గెద్దాడు నగేష్, ఎంపీటీసీ నునావత గోవింద్, స్థానికులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, పెద్దబాబు, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, హేమంత్, తాటి బాలకృష్ణ, తేజావత్ బద్రు, హమాలీ కార్మికులు వ్యాపారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం

కొత్తగూడెం, మార్చి14(కెరటం ప్రతినిధి)

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పాలవంచ సిడిపిఓ ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో అశోక్ నగర్ 1,2 అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా అంగన్వాడీ లబ్ధిదారులతో పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించి చిరుధాన్యాలతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఇద్దరు గర్భిణీలను నమోదు చేసుకొని వారికి థౌసండ్ డేస్ గురించి ,సీమంతాల రూపంలో (గర్భిణీ అని తెలిసినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాల కాలం వ్యవధిని తౌసండ్ డేస్, గోల్డెన్ డేస్ అని అంటారని) తెలియజేశారు. ప్రతి గర్భిణీ, ప్రతి బాలింత, ప్రతి చిన్నారి చిరుధాన్యాలు, భోజన రూపంగా తినడం వలన పోషణ లోపం పారదొలవచ్చని, మూడు సంవత్సరాల నుండి పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రంలో ఉండాలని, అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తారని, యూకేజీ ఎల్కేజీ పుస్తకాలతో పాటు వివిధ రకాల పోస్టర్స్ అంకెల బోర్డు ఆటపాట కథ ద్వారా ప్రైమరీ స్కూలుకు సంసిద్ధం చేస్తామని తెలిపారు. పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని వచ్చిన లబ్ధిదారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి వెంకటరమణ, మహిళా సంఘ సభ్యులు హైమావతి, సుజాత, అంగన్వాడీ టీచర్స్ ఎం పద్మ, బి విజయలక్ష్మి, ఆయాలు సుజాత, జయంతి, మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇఫ్తార్‌కు ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత ఇవ్వడం గొప్ప విషయం

- మొదటి శుక్రవారం రోజునే ఏర్పాటు చేయడం సంతోషకరం
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2263 కోట్లు కేటాయింపు హర్షణీయం
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు

పాల్వంచ, మార్చి14(కెరటం ప్రతినిధి)



అహంకార ప్రభుత్వాన్ని దించి అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్‌కు అత్యంత ప్రాధన్యత ఇవ్వడం గొప్ప విషయమని, దీనిలో భాగంగానే మొదటి శుక్రవారం రోజున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం రోజున ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వంకు మైనార్టీల పట్ల ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నదని అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ. 2263 కోట్లను బడ్జెట్‌లో కేటాయించి వారికి వెన్నుదన్నుగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. గడిచిన మూడు నెలలో మైనారిటీల సంక్షేమానికి రూ. 478.56 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను సొంత భవనాల్లో నిర్మించేందుకు స్థలాలను సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందుతోందని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకుందని తెలిపారు.